విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పిఠాపురంలో దద్దరిల్లిన పవన్ నామినేషన్

విశాలాంధ్ర - పిఠాపురం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. పిఠాపురం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు. పవన్ నామినేషన్ సందర్భంగా జనసేన కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. చేబ్రోలు గ్రామం నుండి పిఠాపురం పాదగయ క్షేత్రం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పవన్ కళ్యాణ్‌కు అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి రామ్ సుందర్ రెడ్డికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి చర్మగీతం పాడాలని ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొణిదేల నాగబాబు, ఎస్‌విఎస్ఎన్ వర్మ తదితరులు పాలుగోనారు.

అనపర్తిలో నాలుగు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం నాలుగు నామినేషన్ దాఖలయ్యాయి. బిజెపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తర పున అబ్బాస్ రెడ్డి, లిబరేషన్ కాం గ్రెస్ తరపున షేక్ సదర్ హుస్సేన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వై శ్రీని వాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్ ఎన్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ల పత్రాలు రిటర్నింగ్ అధికారి మాధురికి అందజేశారు

బీఎస్పీ అభ్యర్థి నామినేషన్. .....

విశాలాంధ్ర - పెరవలి : నిడదవోలు అసెంబ్లి నియోజక వర్గా నికి బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన గుమ్మాపు చిత్ర సేన్ మంగళ వారం నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. రిటర్నింగ్ అధికారి ఆర్ వీ రమణ నాయక్‌కు నామినేషన్ పత్రాలు అందచేసినట్లు చెప్పారు.

కోలాహలంగా దాట్ల సుబ్బరాజు నామినేషన్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మురమళ్ళ టిడిపి క్యాంప్ ఆఫీస్ నుండి భారీ జన సందోహంతో ర్యాలీగా ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలలునుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

రాజోలులో ఐదు నామినేషన్‌లు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు నియోజకవర్గం అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మత్తి జయప్రకాష్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం మొత్తం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్వో తెలిపారు. వైసీపీ నుండి గొల్లపల్లి సూర్యారావు మరో రెండు సెట్లు, ఆయన కుమారుడు గొల్లపల్లి శ్రీధర్ ఒక సెట్, జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ మరోసెట్ నామినేషన్ పత్రాలు ఆర్వోకు సమర్పించారు. నామినేషన్‌ల స్వీకరణకు రెండు రోజులు మాత్రమే ఉందని ఆర్వో తెలిపారు.

ఆరుగురి అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - జగ్గంపేట : సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జగ్గంపేట అసెంబ్లీ స్థానానికి మంగళవారం 6 గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా జుత్తుక నాగేశ్వరరావు 1 సెట్, కాంగ్రెస్ పార్టీ తరుపున మరోతి వీర వెంకట గణేశ్వరరావు 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. స్వతంత్ర అభ్యర్థి పాటంశెట్టి సూర్య చంద్ర 1 సెట్, పాటంశెట్టి వెంకట శ్రీదేవి 1 సెట్ నామినేషన్ అందజేశారన్నారు. వైసీపీ అభ్యర్థిగా తోట వెంకట నరసింహం 2 సెట్లు, తోట సరస్వతి అనే వాణి 1 సెట్ నామినేషన్ వేశారన్నారు. 6 గురు అభ్యర్ధులకు 8సెట్ల నామినేషన్ పత్రాలు దాఖాలయ్యాయన్నారు.

గోపాలపురంలో నాలుగు

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురం (ఎస్ సీ) అసెంబ్లీ నియోజక వర్గ స్థానానికి నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను మంగళవారం దాఖలు చేసినట్లు నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె ఎల్ శివ జ్యోతి తెలిపారు. మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ బిఎస్‌పి అభ్యర్థిగా సిర్రా భరత్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గోపాలపురం (ఎస్ సీ)అసెంబ్లి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. టిడిపి అభ్యర్థి పెనుమాక వినోద కుమారి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గోపాలపురం (ఎస్ సీ) అసెంబ్లి నియోజక వర్గ స్థానానికి టిడిపి పార్టీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్ రాజు తన రెండో సెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు . గోపాలపురం అసెంబ్లి నియోజక వర్గ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా దొడ్డిగర్ల నాగార్జున నామినేషన్ పత్రాలను శివ జ్యోతికు దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

కోలాహలంగా వైసీపీ అభ్యర్థి ద్వారంపూడి నామినేషన్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీ నియోజకవర్గ వైయస్ఆర్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం కోలాహలంగా నామినేషన్ దాఖలు చేశారు. వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వెంటరాగా పండుగ వాతావరణంలో రెండు సెట్ల నామినేషన్లను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావుకు అందజేశారు. ఆయన సతీమణి ద్వారంపూడి మహాలక్ష్మి కూడా మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్‌కు వెళ్లే ముందు ఎమ్మెల్యే ద్వారంపూడిని ఆశీర్వదిస్తూ ఆయన ఇంటి వద్ద పాస్టర్లు ప్రార్థనలు చేశారు. అనంతరం సతీమణి మహాలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి తొలుత సాంబమూర్తి నగర్‌లోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని, జగన్నాథపురం దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. నామినేషన్ ప్రక్రియలో ద్వారంపూడి దంపతులతో పాటు వైశ్య ప్రముఖులు పెద్ది రత్నాజీ, సమయమంతుల కాశి, న్యాయవాది అయ్యంగారి వెంకటేష్ తదితరులు ఉన్నారు. నామినేషన్ ప్రక్రియలో వీరి వెంట ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,, కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సిటీ నియోజకవర్గ పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వరరావు, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి,వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షురాలు శివప్రసన్న, ఏఎంసీ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, మత్స్యకారనాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

వరుపుల సత్యప్రభ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా వరుపుల సత్యప్రభ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె స్వగ్రామం అంపెద్ద శంకర్ల పూడి నుండి నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయలు దేరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ శ్రీనివాసరావుకు నామినేషన్ పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభ మాట్లా డుతూ దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధన కోసం పని చేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

కలెక్టర్ మాధవీలత

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రకటనలు, ప్రచార వీడియోలను జారీ చేసే సమ యంలో తప్పనిసరిగా జిల్లా మీడియా సమన్వయ పర్యవేక్షణ కమీటి ద్వారా ఆమోదం పొందాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత మంగళ వారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఏప్రిల్ 18 నుంచి నామి నేషన్లు స్వీకరించడం జరుగుతున్న దృష్ట్యా ఆయా నియోజక వర్గాల నుంచి పోటీలో నిలిచేందుకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెయ్యడం జరుగుతోందని అన్నారు. ఆ క్రమంలో పోటీలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలను చిత్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని, మార్గదర్శకాలను అనుసరించి ఖచ్చితంగా ముందస్తు అనుమతి మేరకు వాటినీ ప్రచారం చేసుకోవలసి ఉంటుంది అని స్పష్టం చేశారు. వీడియో వాహనాలలో ప్రచారం చెసే విధానంలో ప్రదర్శిస్తున్న వీడియో క్లిప్స్ కోసం ముందస్తు అనుమతి పొందడం తో పాటు ఆయా వివరాలూ కూడా వీడియో లో చూపాల్సి ఉంటుందనీ అన్నారు. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో, సినిమా థియేటర్ లు, లోకల్ ఛానెల్స్, శాటిలైట్ ఛానళ్ళు తదితర విభాగాల్లో ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. అనుమతులు లెకుండా ప్రచారం నిర్వహిస్తే వాటిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద పరిగణించడం జరుగుతుందనీ అని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలియ చేశారు. సామాజిక మాధ్యమాల్లో, ప్రతికల్లో వస్తున్న అనుకూల వార్తల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ఆయా కథనాలు పై సంబంధిత అభ్యర్థుల ఈమెయిల్ ఐడి కి, ఫోన్ లకు వ్యక్తిగతం గా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. వాటిపై 48 గంటల్లో గా వివరణ ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే నామి నేషన్ దాఖలు చేసే క్రమంలో వాటిపై అవగా హన కల్పించడం జరుగుతున్నట్లు, అయినా కొందరు ముందస్తు అనుమతి పొందడం లేదని, అటువంటి వారిపై ఉల్లంఘన నోటీసులని సం బంధిత రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు.

ప్రజాగ్రహం నుంచి జగన్ తప్పించుకోలేరు

-బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాగ్రహం నుండి తప్పించుకోలేరని దాన్ని కప్పిపుచ్చుకోవాలనే తెలుగు దేశం పార్టీపై నిందలు వేస్తున్నారని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పై జరిగిన రాయి విసిరిన దాడిలో అమాయకులను ఇరికించే ప్రయత్నం చేసేందుకు కుటిల యత్నాలు చేశా రని తెలిపారు. ఈ కేసులో వేముల దుర్గారావు నిర్దోషిగా విడుదల అవడం జగన్ అండ్ కో బ్యాచ్ చేసే చట్ట వ్యతిరేక చర్యలకు నిదర్శనం అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మోపిన తప్పుడు కేసు నుండి దుర్గా రావు బయటపడ్డారని దీంతో జగన్ చేసిన కుటిల యత్నాలు బయట పడ్డాయని అన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అనే జగన్ బీసీలను అక్రమ అరెస్టు చేసి కేసులో ఇరికిం చడం బీసీలపై జగన్‌కు ఉన్న కపట ప్రేమను తెలుపుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కూడా అక్రమ అరెస్టు చేయాలని చూశారని దీంతో వైసీపీ ఎన్నికల సాను భూతి డ్రామాలు బయట పడ్డాయని అన్నారు. ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకే జనసేన అధినేత పవన్ కళ్యాణ్, భాజపా పార్టీలతో కలసి పోరాటం చేసేందుకే పొత్తు పెట్టుకున్నామని అన్నారు. యాంటీ బీసీ అయిన జగన్ మోహన్ రెడ్డిని ఈ ఎన్నికలలో ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉండాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీ సత్యనారాయణరెడ్డి, చవల జగన్నాథం, బండారు సత్తిబాబు, సాధనాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగన్ పాలనకు మరోసారి మద్దతివ్వాలి..

విశాలాంధ్ర కొవ్వూరు : జగన్ సంక్షేమ పాలనకు మరొక సారి అవకాశం ఇవ్వాలని కొవ్వూరు వైకాపా అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మంగళ వారం కొవ్వూరు పట్టణంలోని 12వ వార్డులో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాటిల్లోని ప్రతి కుటుంబాలలోని అమలైన సంక్షేమ పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, పట్టణ వైకాపా అధ్యక్షులు రుత్తల భాస్కరరావు, 15 వార్డు కౌన్సిలర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు..

విశాలాంధ్ర - కొవ్వూరు : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య (అచ్చిబాబు) సమక్షంలో కొవ్వూరు మండలం , ధర్మవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెంపాటి సత్యనారాయణ , పోలిశెట్టి సత్యనారాయణ , యర్రా నాగేంద్రం, బండారు కామేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో గారపాటి వెంకట కృష్ణ వెంపాటి యుగంధర్ , ధర్మవరం బాబీ (వెంకట కృష్ణ) తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పల్లట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ అభ్యర్థి రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత దేవరపల్లి మండలం పల్లంట్లలో మంగళ వారం వైసీపీ అభ్యర్థి రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత పల్లంట్లలో పార్టీ కార్యాలయం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లా డుతూ వైసీపీ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందినవారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలంటే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఘనమని జనార్ధనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, జడ్పీటిసి పొట్టి స్వర్ణలత, సర్పంచ్ వెంకటరమణ, గోపాలపురం జడ్పీటిసి, లలిత గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి వైసీపీ నేతలు రాంబాబు గడ జగదీష్ కుసులూరి వెంకట సతీష్ దోనెల్లి జానకిరామ్ వైసీపీ నేతలు కార్యకర్తలు మహిళలు మహిళ నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి పళ్లంరాజు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కాకినాడ : మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి మంగపతి పళ్ళంరాజు 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు మంగళవారం మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ తిరు మల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజుతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన నివాసం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో వచ్చి కలెక్టర్ జె నివాస్‌కు నాలుగు సెట్టులు నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఆరు సెట్లు నామనేషన్లు దాఖలు

విశాలాంధ్ర-రాజానగరం: మే 13న జరుగనున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలకి సంబంధించి నామనేషన్లు స్వీకరణ కార్యక్రమాలు పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ అరవ రోజు ఆరుసెట్ల నామినేషన్లు అందినట్లు రిటర్నింగ్ అధికారి (ఆర్వో) ఎ.చైత్ర వర్షిణి అన్నారు. మరో స్వతంత్ర అభ్యర్థిగా మరొక రు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని చైత్ర వర్షిణి తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థుల పత్రాలను పరిశీలించిన ఆర్వో నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ నేతలు కుర్రెళ్ళ గంగరాజు, అంకం గోపి,ముప్పిడి శ్రీను,సీపీఐ నాయకులు, జట్ల సంఘం అధ్యక్షులు,సీపీఐ జిల్లా కార్యదర్శి కుండ్రుపు రాంబాబు,సీపీఐ పార్టీ నాయకులు పి.దేవుడు బాబు,సభ్యులు జ్యోతి రాజు,రొక్కం బాలకృష్ణ, సీపీఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి విద్యా కుసుమాలకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర - అమలాపురం : పేదింటి విద్యా కుసుమాలు ఉత్తమ ప్రతిభా పాటవాలను కనబరిచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులను స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులకు 10వ తరగతి తొలిమెట్టని ఇప్పటినుండి ఉన్నత చదువులపై దృష్టి పెట్టి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇటు జిల్లాకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు. అల్లవరం మండలం ఓడలరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన పినుపోటు ఎస్తేత, (595 మార్కులు) కొత్తపేట మండలం చప్పిడి వారి పాలెం ఉన్నత పాఠశాలకు చెందిన నూకాపేయ్ నవనీత్(593), ఉప్పల మొత్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఆకుల బిందు శరణ్య,(592) మండపేట మండలం ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మల్లేశ్వర పు శిరీష (591), మామిడి కుదురు మండలం మొగలి కుదురు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బొంతు హర్షిత (590), మల్కిపురం మండలం కేసనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన అడబాల సూర్య నాగదేవి కీర్తన (590), మామిడి కుదురు మండలం పెదపట్నం లంక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గిడుగు శ్రీరామ దుర్గ (590) మార్కులు అమలాపురం స్కూలుకు చెందిన ఎం మౌర్య (561) సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ విభాగం డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీసెల్ నాయకులతో పవన్ కళ్యాణ్ భేటీ

విశాలాంధ్ర - పిఠాపురం : హైదారాబాద్ భీంరావ్ బాడ అని అంబేద్కర్ పేరుతో ఉన్న కాలనీని కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తే, వారికి అండగా నిలబడేందుకు వెళ్లి పోరాడినందుకు కేసు పడిందని జనసేన పార్టీ అధ్యక్షులు, పిఠాపురం నియోజక వర్గం అభ్యర్థి పవన్ కళ్యాణ్ తెలిపారు. చేబ్రోలులోని తన నివాసంలో పిఠా పురం నియోజక వర్గం టీడీపీ ఎస్సీ సెల్ నాయకులతో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నా దగ్గర బలంగా పోరాడే ఎస్సీ నాయకుల కంటే, బలమైన ఇంటలెక్చువల్ ఎస్సీ నాయకులు ఉన్నారు. అంబేద్కర్ విద్యా విధాన పథకం పేరు తీసేసి జగన్ విదేశీ విద్యా పథకం అని పేరు మార్చింది వైసీపీ ప్రభుత్వం. అంబేద్కర్ పేరు తీసేసే హక్కు దేశంలో ఎవరికీ లేదని అన్నారు. నేను అంబేద్కర్ భావ జాలం అర్థం చేసుకున్న వాడిని, అన్ని వర్గాలను సమాన న్యాయం జర గాలి అని కోరుకునే వాడినని అన్నారు. నేను ఎస్సీల గౌరవాన్ని ఏ రోజు కూడా తగ్గించే ప్రయత్నం చేయను. ఇక్కడ ఇల్లు నిర్మాణం పూర్తయ్యాక ప్రతీ ఒక్కరికీ వచ్చి సమస్యలు చెప్పుకొనేలా, నన్ను కలిసేలా ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో 11 మంది మహి ళలు ఉంటే అందులో ఒక దళిత మహిళ ఉంది, అప్పటి నుంచే దళిత మహిళలు చైతన్యవంతంగా ఉన్నారు. వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాని, అన్నారు. వర్మ ఎమ్మెల్యే అభ్యర్థి కాకపోయినా ఆయనకు గౌరవం ఇచ్చే బాధ్యత ఉందని, ఆయనను చట్టసభల్లో కూర్చోబెట్టే బాధ్యత తీసుకుంటానని పవన్ తెలిపారు.

చెయ్యేరు గ్రామాన్ని తీర్చిదిద్దుతా

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఐదేళ్ల కాలంలో చెయ్యేరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మరోసారి ఓట్లు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన చెయ్యరు గ్రామంలో విస్తృతంగా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా వెళ్లి ఓట్లను అభ్యర్ధించారు. ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ తన హయాంలోనే నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీరిందని, మౌలిక వసతులు కల్పించామని మళ్లీ గెలిపిస్తే మరిన్ని సేవలు అందిస్తానన్నారు. ఈ ప్రచారంలో వైసీపీ నాయ కులుపితాని బాలకృష్ణ, నడింపల్లి సూరిబాబు, సంసాని నాగేశ్వరరావు, గంటి వెంకట సుధాకర్, నల్లా నరసింహమూర్తి, కాశి బాల ముని కుమారి, ఉచ్చిల రవి కుమార్, పెయిల చిట్టి బాబు, నాగేశ్వరరావు, మమ్మురాజు, శ్రీను రాజు, పాకలపాటి సత్యమాంబికా వర్మ, పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కూటమి ప్రచారం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజా నీరాజనంతో సాగిన కూటమి ప్రచారం. మండలంలో కాటవరం గ్రామంలో మంగళవారం టీడీపీ ఇంచార్జ్ బొడ్డు వెం కటరమణ చౌదరి, జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, తోట పవన్ కుమార్ తో కలిసి ఉమ్మడి కోటమీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బత్తుల బలరామకృష్ణకి గాజు గ్లాసు పై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. దీనిలో భాగంగా కోపమా పార్టీల ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంత మందించి ప్రజలకు సంక్షేమ అందించాలని సదుద్దేశంతో కూటమి ఏర్పడి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి రంగారావు, గుడపాటి శ్రీనివాస్, పోలిన కృష్ణ, వలవల రాజా, జనసేన మండల అధ్యక్షుడు విజయ శంకర్, వెంకటేశ్వరరావు, కోటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

ఐఎస్టీఎస్ ఖాతాలో మరో మైలురాయి

- కళాశాలకు ఎక్సలెన్సు అవార్డులు రావడం హర్షణీయం
- ఐఎస్టిఎస్ కళాశాల చైర్మన్ ఉపేంద్ర రెడ్డి

విశాలాంధ్ర - రాజానగరం : విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తూ వివిధ అవార్డులను సొంతం చేసుకుంటున్న ఐఎస్టిఎస్ ఖాతాలో మరో మైలురాయి చేరింది. మండలంలోని తూర్పు గానుగూడెం గ్రామంలోని ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ కె.ఉపేంద్ర రెడ్డి మంగళ వారం మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకులకు అవార్డులు లభించడం హర్షణీయ మన్నారు. కళాశాల నందు బ్రైనో విజన్ సంస్థ భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్సు ఆధ్వ ర్యంలో విద్య రంగంలో విశేష సేవలందించిన అధ్యాపకులకు ప్రతి ఏటా అందించే ఉత్తమ అధ్యాపకులు అవార్డులను తమ కళాశాల అధ్యాపకులకు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు.దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వై రాజాశ్రీరావు భీష్మాచార్య అవార్డు, మరియు వైస్ ప్రిన్సిపాల్ డిడిడి సూరిబాబుకి జ్యేష్ఠాచార్య అవా ర్డులను విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఆడిటోరియం నందు వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్ రెడ్డి మరియు ఏఐసీటీఈ న్యూ ఢిల్లీ చీఫ్ కోఆర్డినేటర్ బుద్ధ చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఈ నెల 22న అవార్డులు అందుకునట్లు చెప్పారు.విద్య పట్ల తమ అధ్యాపకుల అంకితభావానికి తగిన గుర్తింపు లభించిందని, ఇది వారి అత్యుత్తమ నిబద్ధతకు ప్రతీక అని కొనియాడారు.తోటి అధ్యాపకులు వారి విజయాల నుండి ప్రేరణ పొందాలని మరియు పరిశోధన ప్రయత్నాలలో పాల్గొనాలని కోరారు. అనంతరం పలువురు వారిని అభినందించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ అనూష రెడ్డి, ఎవో ఇక్బాల్, హెచ్వోడిలు, స్టూడెంట్స్‌కి అభినందనలు తెలిపారు.

కాకినాడ జిల్లాలో 32 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - కాకినాడ : సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో మంగళవారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఏడు శాసనసభ నియోజక వర్గాల్లో 26 మంది నామినేషన్లు, కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ఆరుగురు నామినేషన్ల మొత్తం 32 మంది నామినేషన్‌లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నాగేశ్వరరావు యనమల రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి లోవరాజు లాలం ఒక సెట్‌బీ స్వతంత్ర అభ్యర్థి ఆది వెంకట సత్యనారాయణ వేగి ఒక సెట్ నామినేషన్ల దాఖలు చేశారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి సత్యప్రభ వరుపుల రెండు సెట్లు, సత్యవతి వరుపుల ఒక సెట్‌బీ బహుజన సమాజ్ పార్టీ నుంచి బూర్తి శ్రీను బాబు ఒక సెట్, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి నీరుకొండ వీరవెంకట సత్యనారాయణ ఒక సెట్ నామినేషన్ వేశారన్నారు. పిఠాపురం నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి మొగలి లక్ష్మణమూర్తి ఒక సెట్లుబీ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థి మద్దూరి వీరబాబు ఒక సెట్ నామినేషన్‌బీ జనసేన పార్టీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ కొణిదల రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారన్నారు.

ఓటు వినియోగంపై 'సెల్ఫీ పాయింట్'

ప్రారంభించిన ఆర్వో వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : 'ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించు కుంటా'...అన్న నినాదంతో ఓటర్లను చైతన్య వంతం చేసే దిశగా అధికారులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్(స్వీప్)లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఈ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇందుకు సంబంధించిన ప్రచారబోర్డును సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు ప్రారంభించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లతోపాటు ఓటు హక్కు ఉన్నప్పటికీ ఓటు వేసేందుకు నిరాసక్తత కనబరిచే ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని ఆర్వో వెంకటరావు చెప్పారు. ఓటు హక్కు కలిగిన ఓటర్ల కోసం 'సెల్ఫీపాయింట్' పేరుతో ఈ బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. యువత చైతన్యవంతులై ఓటు విలువ, ప్రాధాన్యతను అర్థం చేసుకుని ఖచ్చితంగా వచ్చే మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆర్వో వెంకటరావు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్వో చల్లన్నదొర, ఎంహెచ్‌వో పృధ్వీచరణ్, వివిధ విభాగాధిపతులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

200 మందికి టీడీపీ తీర్థం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి మంగళవారం సుమారు 200 మంది చేరారు. టిఎన్‌టియూసీ నగర అధ్యక్షులు నల్లం శ్రీను, ఉపాధ్యక్షులు సత్తిబాబు ఆధ్వర్యంలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో వైకాపాకు చెందిన ది ఓల్డ్ ఐరన్ స్క్రాప్ ఆటో రిక్షా వర్కర్స్ యూనియన్ సభ్యులు మొత్తం 200 మంది చేరగా వారందరికీ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ , జనసేన , బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడికి నగర టిఎన్‌టియూసీలో పదవి ఇవ్వడం జరిగింది. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక, ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున, అలాగే పార్టీ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరినట్టు ది ఓల్డ్ ఐరన్ స్క్రాప్ ఆటో రిక్షా వర్కర్స్ యూనియన్ సభ్యులు తెలిపారు.

టీడీపీ పట్టణాధ్యక్షుడిగా నారాయణ స్వామి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మూది నారాయణ స్వామిని నియమించినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నుండి మంగళవారం ప్రకటన విడుదల చేసి నట్లు నారాయణస్వామి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మూది నారాయణస్వామి మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో స్థానిక 14వ వార్డు కౌన్సి లర్‌గా ఉన్న తనను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెంనాయుడు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఈ నియామక పత్రాన్ని తనకు అందజేశారని అన్నారు. అలాగే ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని అన్నా రు. రానున్న ఎన్నికలలో టిడిపి గెలిపే లక్ష్యంగా తాను పనిచేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పాస్టర్ రత్నం కుటుంబసభ్యులకు రమణారావు పరామర్శ

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి అంబేద్కర్ నగర్‌కు చెందిన ఫెయిత్ హెూమ్ చర్చ్ పాస్టర్ ఎస్ రత్నం ఇటీవల మృతి చెందారు. పాస్టర్ రత్నం కుటుంబ సభ్యులను మంగళ వారం అమలాపురం నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్‌సిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండే షన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శిం చారు. పాస్టర్ రత్నం మృతి కుటుంబానికి సంఘానికి తీరని లోటని రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు రమణారావు తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

భీమవరం అభివృద్ధిని గాలికొదిలేశారు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం మండలంలోని గ్రామాల అభివృద్ధిని జగన్ అండ్ కో బ్యాచ్ గాలికొదిలేసారని, ఈ గాలి ప్రభుత్వాన్ని నమ్మేది లేదని, రానున్నది ప్రజలు కోరుకునే సువర్ణ సుపరిపాలన ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే, భీమవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం జొన్నలగరువు, తుందుర్రు, బేతపూడి, తాడేరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే అంజిబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, ప్రజల అవసరాల నిమిత్తం తన హయాంలో గొల్లవానితిప్ప, డిఎన్నార్ కళాశాల రోడ్, తోకతిప్ప గ్రామాలకు అనుకుని యనమదుర్రుపై మూడు వంతెనలను నిర్మించామని తెలిపారు. ఇప్పటికీ ఆ వంతెనలను ఉపయోగంలోకి తీసుకుని రాలేదని, ఈ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అనేదే శూన్యమైందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రమేష్ కుమార్, కత్తుల నిలేంద్ర, వబిలిశెట్టి రామకృష్ణ, అరేటి ప్రకాష్, వీర మహిళలు, టీడీపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతిలో నారాయణపురం హైస్కూలు ఘనవిజయం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నారాయణ పురం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఘన విజయం సాధించారని పాఠశాల హెచ్ఎం షేక్ మీరా సాహెబ్ తెలిపారు. మంగళ వారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. 2023- 24 విద్యా సంవత్సరంలో మొత్తం 114 మంది విద్యార్థులకు 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఏలూరు జిల్లాలో ఘన విజయం సాధించారు. పాఠశాల స్థాయిలో గోపి వెంకట సాయి రవితేజ అత్యధికంగా 578/600 మార్కులు, పొన్నాడ పవన్ కుమార్ 577/600 మార్కులు, నక్క బాల శివ సాయి శ్రీనివాస్ 575/600 మార్కులు, పాలపర్తి సూర్య దీపిక 570/600 మార్కులు పాఠశాల మొదటి రెండవ మూడవ నాలుగవ స్థానాల్లో నిలిచారు . 12 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు తెలుగులో నూటికి నూరు100/100 మార్కులు. హిందీ 96100 మార్కులు, ఇంగ్లీష్ 93/100 మార్కులు, గణితము 100/100 మార్కులు, సైన్స్ 98/100 మార్కులు, సోషల్ 100/ 100 మార్కులు సాధించారని తెలియజేశారు.

ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పుష్పగుచ్చాలు నగదు బహుమతులతో సత్కరించారు .ఈ ఘనవిజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ అభినందన సభలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులను సత్కరించిన మానవత

విశాలాంధ్ర- పెంటపాడు: మానవత పెంటపాడు మండలం, మండల విద్యాశాఖల ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో 2023-2024 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎంఈఓ టీవీ.రామకృష్ణ అధ్యక్షతన మండల అధికారులు,మానవత కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విలువైన విద్యాసామాగ్రితోపాటు మెమెంటోలు,దుశ్శాలువాలతో సన్మానించారు. మానవత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, పూర్వపు ఆంధ్రాబ్యాంక్ సీనియర్ మేనేజర్ తాడేపల్లి మోహన రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ టీవీ. రామకృష్ణ మాట్లాడుతూ సేవలలో అగ్రగామియైన మానవత శాఖ మన మండలంలో వుండడం మన అదృష్టమని, ప్రజాహిత కార్యక్రమాలకు అత్యంతప్రాధాన్యత నిస్తూ.... విద్యపట్ల మానవత చూపుతున్న ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు సూర్యనారాయణ, జి. కనకారావు ,టి.పాల్ వేదికపై మాట్లాడారు. ముఖ్యఅతిథి మోహన రావు మాట్లాడుతూ, ప్రతీ వ్యక్తిలోనూ నిగూఢంగా శక్తి దాగివుంటుందని, దానిని బయటకు తీసుకురాగలిగినవాడే విజేతఅవుతాడని, ప్రతీ విద్యార్థి నైతిక విలువలు కలిగి, తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు పట్ల గౌరవభావంతో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పి.నిఖిల నాగశ్రీ 580,కే. మనోహర్ 572, టి.యశ్వంత్ 570, బి.ప్రసన్న కుమారి 550, వై. నిస్సి 538, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు వి.వాసంత్ 588, కే.సదా ఐశ్వర్య 583, ఎం.డోలా నాగేంద్ర కుమార్ 582 మార్కులతో మండల స్థాయిలో ఉత్తీర్ణత కనబరిచారు. మానవత సభ్యులు సాంబ శివరావు,శ్రీనివాసరావు , విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పట్టణానికి చెందిన మానవతా సంస్థ సభ్యులు సొలస సుధాకర్ కుమారునికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 574 మార్కులు వచ్చిన సందర్భంగా మానవతా శాఖ ఆధ్వర్యంలో స్థానిక వినాయకుని ఆలయం వద్ద వాహన దారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజా దాహార్తిని తీర్చడం కోసం మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని, ఎప్పటికప్పుడు శీతల పానీయాలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ శాఖ సభ్యులు ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, వివిఎస్ఎన్ స్వామి, గుడిమెట్ల గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో గవరవరం సచివాలయంలో 1లో 10 మందివాలంటీర్లు, సచివాలయం 2 లో ఏడుగురు వాలంటీర్లు, రామానుజపురం సచివాలయ పరిధిలో 11 మంది వాలంటీర్లు మంగళవారం వారి రాజీనామా లేఖలను స్వచ్ఛందంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె. అశోక్ కుమార్ కు అందజేసినట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. వారి రాజీనామా లేఖలను ఆమోదించినట్టు తెలిపారు.

బంగారు పతకాలు సాధించిన బాలలకు అభినందన

విశాలాంధ్ర-తణుకు : జాతీయస్థాయి చిత్రకళ పోటీలలో తణుకు బాలుర ఉన్నత పాఠశాల బాలబాలికలు అత్యున్నత ప్రతిభ కనబరిచి బంగారు వెండి పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు చిత్రకళలో తమ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు.
ఇటీవల నెల్లూరు, విజయవాడలలో జరిగిన జాతీయ స్థాయి చిత్రకళ పోటీలలో వివిధ అంశాలను చిత్రాలుగా మలిచి బంగారు వెండి పతకాలు సాధించారని తెలిపారు. అమీర్ ఆర్ట్ అకాడమీ నెల్లూరు, డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ విజయవాడ జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలలో 35 మంది విద్యార్థులు బంగారు వెండి పతకాలు సాధించారని చిత్రకళ ఉపాధ్యాయుడు డాక్టర్ వెంపటాపు వివరించారు. విజేతలను పాఠశాల సెక్రటరీ జి. జె .ప్రభువరం, కనకదుర్గేశ్వరి, శైలజ ఉమాదేవి ,వీరభద్రం, భీమేశ్వర రావు ,కేశవ శర్మ,పాపారావు, వీరబాబు, సంజయ్ గాంధీ, రాధ, షీలా ,సురేంద్రనాథ్ తదితరులు అభినందించారు.

ధర్మరాజు నామినేషన్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల కూటమి అసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు మంగళవారం ఉంగుటూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి భారీగా తరలి వచ్చిన మహిళలు, యువకులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ధర్మరాజుతో పాటు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉంగుటూరు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, నియోజకవర్గం జనసేన పార్టీ ఎన్నికల నిర్వహణ సమన్వయ కర్త వట్టి పవన్, మాజీ జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ధర్మరాజు తొలుత స్వగ్రామమైన నిడమర్రు మండలం పత్తేపురం గ్రామంలో గ్రామ దేవత చిట్టాలమ్మా తల్లి వారిని దర్శించుకొని అక్కడ నుండి ర్యాలీగా ప్రారంభమై నారాయణపురం మురుగు కోడు వంతెన దగ్గరకు నిడమర్రు, గణపవరం, గణపవరం భీమడోలు మండలాల కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వెళ్లారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పత్స మట్ల ధర్మరాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ కె ఖాజావలికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉంగుటూరు నియోజకవర్గం నుంచి జనసేన,టీడీపీ, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భారీ ఎత్తున జనం రావడంతో ఉంగుటూరు గ్రామమంతా జనసముద్రమైంది. ధర్మరాజు నామినేషన్ తీన్మార్ డబ్బులతో, బాణా సంచులు కాల్పులతో, సినీ నటుల వేషధారణ లతో ఊరేగింపు జరిగింది. గ్రామమంతా కూటమి పార్టీ ర్యాలీతో కళకళలాడింది. భారీ ర్యాలీతో కూటమి పార్టీలో నూతన ఉత్సాహం వచ్చింది.

దెందులూరులో జోరుగా చింతమనేని ప్రచారం

విశాలాంధ్ర-దెందులూరు: మంగళవారం ఉదయం దెందులూరు మండలంలో టిడిపి జనసేన బిజెపి నాయకు లతో కలిసి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దెందులూరు మండలం పెరుగు గూడెం, చల్ల చింతలపూడి, ముప్పవరం, సీతంపేట గ్రామాల్లో చింతమనేనికి పూల జల్లులు, మహిళల మంగళ హారతులతో గ్రామ గ్రామాన చింతమనేనికి ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలను ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో 2సార్లు తనను ఎమ్మెల్యేగా చేశారని, ఈ సారి కూడా మీ అందరి ఆదరాభిమానాలు, ఆశీస్సులతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సెక్రటరీ ఘంట సాల వెంకట లక్ష్మి, దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), జనసేన నాయకులు కోటారు ఆదిశేషు, మండల కార్యదర్శి సత్తిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకటరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దశరథ్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు,టిడిపి బిజెపి జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర: పాలకోడేరు : తెలుగుదేశం, జనసేన, బిజెపి, బలపరిచిన కూటమి అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘు రామ కృష్ణంరాజు ప్రజలను కోరారు. పాలకోడేరు మండలం వేంద్ర, కొండేపూడి గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, పేదల జీవితాల్లో మళ్లీ వెలుగులు రావాలన్న, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలన్న తెదేపా అధికారంలోకి ప్రజలు తీసుకురావాలని అందుకు ఓటర్లు అంతా ఒక ఓటు సైకిల్ గుర్తుపై, మరొక ఓటు కమలం గుర్తుపై వేసి రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీని, కేంద్రంలోబిజెపి పార్టీనిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణంరాజుతో పాటు ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు,ఉండిజనసేన పార్టీ కన్వీనర్ జుత్తిగ నాగరాజు, పాలకోడేరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొట్రాజు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పాల చలపతి, తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు, జనసేన పార్టీ ఎంపీటీసీలు, వీరవల్లి రమణ, మందపాటి రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ విజయంతోనే బలహీన వర్గాలకు న్యాయం

విశాలాంధ్ర- నూజివీడు : రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం తోనే సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్రావు అన్నారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బీసీలకు పదవులు ఇచ్చిన వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడంలో విఫలమైందన్నారు. బీసీలకు ఎన్నో చేశామని గొప్పలు చెప్పే ప్రభుత్వం బీసీలకు అందాల్సిన పెద్ద పథకాలను తొలగించి వాటి స్థానంలో అరకొర పథకాలతో మభ్యపెట్టిందన్నారు. రాష్ట్రంలో బీసీలు ఉనికిని కాపాడుకోవాలని ఉద్దేశంతో తెలుగుదేశం కూటమికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూజివీడు నియో జకవర్గంలో రెండుసార్లు పోటీ చేసిన బీసీ అభ్యర్థిని గెలిపించుకోవడంలో బీసీలు విఫలమయ్యారని ఈసారైనా పార్థసారధిని గెలిపించుకోవడం ద్వారా బీసీ ఐక్యతను చాటాలన్నారు.

ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ కూటమికి మద్దతు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాలంకి సుబ్బారాయన్ తెలిపారు. సోమవారం స్థానిక బాల్క నృష్ట్ హోటల్ కాన్ఫరెన్స్ లో పెన్షనర్స్ పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సుబ్బరాయన్ మాట్లాడుతూ జగన్ పాలనలో పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. పెన్షనర్స్‌కు ప్రభుత్వం తగిన గుర్తింపు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెన్షన్ మీదే ఆధారపడుతున్న జీవితాలు నరకం చూస్తున్నాయన్నారు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్స్ రావాలన్నా,11వపిఆర్‌సిలో జరిగిన నష్టాలను 12వ పి.ఆర్.సి ద్వారా సాధించుకోవడం కోసం ఈ ప్రయత్నం అన్నారు. పెన్షన్ సంక్షేమం కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫ్రిన్సెస్ ఉద్యోగులకు 20 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సాధన కోసం మనం కూటమిని గెలిపించాలన్నారు. సెక్రెటరీ బి. పెద్దన్న గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉద్యోగులను పెన్షనర్లను విభజించి పాలిస్తుందని అన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమై చనిపోయారని అవన్నీ ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాలంకి అబ్రహం, పి.హరికృష్ణ, వై వి ఎస్ సత్యనారాయణ, నాగభూషణం, కే కామరాజు రవీంద్ర, పెన్షనర్లు పాల్గొన్నారు.

వై.యన్. కళాశాలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రశంస

విశాలాంధ్ర-నరసాపురం: స్థానిక వై. యన్. కళాశాల ఇటీవల కాలంలో నాక్‌లో 'ఎ ప్లస్' గ్రేడ్ పొంది నందుకు రాజమహేంద్రవరం లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థాపించి 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావుకి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.జి.ఎస్.వి.ఎస్.సాయిబాబాకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. పద్మరాజు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. పద్మరాజు మాట్లాడుతూ 'ఉభయ గోదావరి జిల్లాలకు ఒక విశ్వవిద్యాలయం స్థాపించుటకు అనేకమంది పెద్దలు కృషి చేశారని, అందులో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు ముందుండి నడిపించారని సభా ముఖంగా ప్రశంసిస్తూ, ఆ కృషి ఫలితంగా అప్పటి ప్రభుత్వం రాజమహేంద్రవరంలో 2006లో శంకుస్థాపన చేసి, 2012 నుండి కోర్సులను ప్రారంబించి, 2014 నుండి ఉభయ గోదావరి జిల్లాల యందు ఉన్న కళాశాలలన్నీ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధి లోకి తీసుకురావడం జరిగిందని, అప్పటి నుండి ఈ పరిధిలోని కళాశాలలన్నీ ఎంతో అభివృద్ధి చెందాయని, దానికి ఉదాహరణ వై. యన్. కళాశాల నాక్ నందు 'ఎ ప్లస్' గ్రేడ్ సాధించడమే' అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు, డీన్ డాక్టర్ గంధం రామ కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందిస్తున్నాం

ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్‌బాషా

విశాలాంధ్ర - నిడమర్రు: జిల్లాలో దాళ్వా వరి కోతలు పూర్తి కావస్తున్నాయని రైతులకు మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ దాషా అన్నారు. మంగళ వారం నిడమర్రు మండలం అడవి కొలను గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులెక్కువగా రైతు భరోసా కేంద్రాలకు ఎంటియు 1121 ధాన్యాన్ని సాగు చేయడం జరిగిందని ఈ ధాన్యాన్ని తేమ శాతం 15 నుండి 16 శాతం వరకు వస్తుందని ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల ఒకటి రెండు రోజుల్లో ధాన్యం ఎండుతున్నాయని అన్నారు. చుట్టుపక్కల రైస్ మిల్లర్ల లేకపోవడం వలన ఏలూరు పట్లూరు పెదపాడు రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గోని సంచులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. గీతాదేవి, టెక్నికల్ ఏవో ప్రవీణ్, ఏఈఓ జ్యోతి, సొసైటీ సెక్రటరీ హరిబాబు, వ్యవసాయ సహాయకులు హనుమంతరావు రైతులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో జంగారెడ్డిగూడెం శ్రీ చైతన్య విజయభేరి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు 2023 - 24 పదవతరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 593 మార్కులతో అద్దంకి స్నేహిత్ (టి. నరసాపురం),కొల్లి జస్విన్ (జంగారెడ్డిగూడెం) విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం పాస్ పర్సంటేజ్‌తో పాటు సి- బ్యాచ్ విద్యార్థులు 560 మార్కుల ఏవరేజ్, 515 మార్కుల స్కూలు యావరేజ్‌తో పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇంతటి మంచి ఫలితాలు తమ పాఠశాలలో టెక్నో, సి బ్యాచ్ ప్రోగ్రామ్స్ వలనే సాధ్యమయ్యాయని తెలియజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఏజీఎం పి. పార్థసారథి ,సిహెచ్ ఉదయ భాస్కర్, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఏవో కే. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓట్లు వెయ్యాలి

విశాలాంధ్ర-మొగల్తూరు: టిడిపి, జనసేన, బిజెపి కూటమి నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ విజయానికి మద్దతుగా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, జనసేన సీనియర్ నాయకులు చాగంటి చిన్నా, బొమ్మిడి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వారి భవిష్యత్తుతో పాటు రాష్ట్ర భవిష్యత్తు ను కూడా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. గత ఐదు ఏళ్లుగా జగన్ పాలనలో రాష్ట్రం అంధకారం లోకి వెళ్లిపోయిందని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు అవినీతి, కక్షలు, దారుణాలు, దోపిడీలతో పాలన కొనసాగించారని అన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటెయ్యండి

విశాలాంధ్ర-పోడూరు : నియోజకవర్గంలో అమలుచేసిన సంక్షేమం , అభివృద్ధి పనులు చూసి తనకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని ఆచంట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు కోరారు. పోడూరులో ప్రధాన వీధులలో మంగళవారం ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి తనను పార్లమెంట్ అభ్యర్థి ఉమాబాలను అఖండ మెజారిటీతో గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొని పూలదండలతో హారతులతో శ్రీ రంగనాథరాజుకు స్వాగతం పలికారు. సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజు సొసైటీ అధ్యక్షులు ఆర్ శివాజీ రాజు,వైసీపీ మండల నాయకులు చేకూరి సూరిబాబు, పోడూరి సాయి పోతుమూడి రామచంద్రరావు పైడి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అసెంబ్లీకి పలువురు నామినేషన్లు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అసెంబ్లీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున దండు శ్రీనివాస్ రాజు మంగళవారం రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులరాజుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆయనతో పాటు ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. వైసిపి తరఫున ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుమారుడు గ్రంధి సత్యరవితేజ నామినేషన్ సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థులుగా గుబ్బల రామకృష్ణ, పులపర్తి సత్యవాణి, చామకూరి పద్మపతి, అంకెం వెంకటరమణ, జై భీమ్ పార్టీ తరఫున బసవాని పవన్ కుమార్ తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందచేశారు.

అంతరాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట నిఘా

విశాలాంధ్ర-ఏలూరు : ఎటువంటి ప్రలోభాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలోఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించే క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏపి, తెలంగాణ సరిహద్దుల జిల్లాల అధికారులసమన్వయం ఎంతో అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వి.సి. హాలు నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఏలూరు జిల్లాల అధికారులతో అంతరాష్ట్ర సరిహద్దుల్లో అనుసరించవలసిన నిఘా తదితర అంశాలపై జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు గౌతమ్, ప్రియాంక, ఎస్పీలతో పాటు రెవిన్యూ, పోలీస్, ఎక్సైజ్, ఎస్ఇబి , కమర్షియల్ టాక్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గత గోదావరి వరదల సమయంలో ఏమేరకు సమన్వయంతో పనిచేశామో అదే స్ఫూర్తితో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరస్పర సమాచార మార్పిడితో ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దామన్నారు. తద్వారా మరింత మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికలు కీలక దశకు చేరుకుంటున్న దృష్ట్యా వివిధ మార్గాల్లో నగదు, మద్యం, రవాణాకు వివిధ రూపాలను ఎంచుకునే అవకాశం వుంటుందని అటువంటి చర్యలను ఉక్కుపాదంలో నియంత్రించేందుకు పటిష్టమైన నిఘా వుంచాలన్నారు. ఇప్పటికే అంతరాష్ట్ర సరిహద్దుల్లో 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని అందులో తాటియాకులగూడెం వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును కూడా నియమిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్. సూర్యచంద్రరావు, వాణిజ్యపన్నుల శాఖ డిప్యూటీ కమీషనరు డి. శ్రీలక్ష్మి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరమేశ్వరన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నర్సాపురం పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మ నామినేషన్

విశాలాంధ్ర -భీమవరం: నర్సాపురం పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాస వర్మ బిజెపి, టిడిపి, జనసేన నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి సుమిత్ కుమార్ కు మంగళవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమన్నారు. తమ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు ప్రజలు ఆదరిస్తున్నారని వారి నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నర్సాపురం పార్లమెంటుకు తాను పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోను తమ కూటమిలోని మిత్రులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర బిజెపి పరిశీలకులు అజిత్ సింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్డీఏ కూటమి విజయానికి ఆంధ్రప్రదేశ్లో అనుకూలమైన పరిస్థితులు బాగా కనిపిస్తున్నాయన్నారు. ఆచంట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీనివాస వర్మ అభ్యర్థిత్వం ఖరారు అయినప్పుడు ఆయన వీక్ కాండిడేట్ అంటూ ప్రచారం చేశారని వాళ్ళు ఇప్పుడు చెంపలు వేసుకోవాలి అన్నారు.. బలమైన అభ్యర్థిగా శ్రీనివాస వర్మ ఎంపీగా గెలుస్తున్నారన్నారు. తొలుత చినఅమిరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ అడ్డవంతెన, పాతబస్టాండ్, ప్రకాశం చౌక్, కొత్తబస్టాండ్, విస్సాకోడేరు వంతెన మీదుగా కలెక్టరేట్ వద్ద కు చేరుకుంది. టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, టిడిపి, జనసేన నాయకులు ర్యాలీ లో పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, బిజెపి నాయకులు ఉన్నారు.

తోట సీతారామలక్ష్మికి అభినందనలు

విశాలాంధ్ర -భీమవరం: టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన తోట సీతారామలక్ష్మిని పలువురు టిడిపి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినిడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తోట సీతారామలక్ష్మి భీమవరం మున్సిపల్ చైర్ పర్సన్ గా సుదీర్ఘకాలం ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా అధ్యక్షురాలిగా నర్సాపురం పార్లమెంట్ అధ్యక్షురాలిగా రాజ్యసభ సభ్యురాలిగా ఎటువంటి అవినీతికి తావులేకుండా సమర్థవంతంగా పనిచేశారని ప్రశంసించి శాలువవేసి సత్కరించారు. తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలిగా గౌరవిస్తూ ఇచ్చిన పదవికి న్యాయంచేస్తూ రానున్న ఎన్నికలలో ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తనకు సముచితస్థానం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉండి శాసనసభ్యుడు నర్సాపురం పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మంతెన రామరాజు, ఉండి శాసనసభ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ అప్పారావు, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్, నర్సాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామాంజనేయరాజు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జిలు వార్డ్, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

గురజలో 20 ఎకరాల గడ్డివామి దగ్ధం

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రమాదవశాత్తు గడ్డివామికి నిప్పంటుకుని దగ్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే ముదినేపల్లి మండలం గురజ గ్రామంలో పెయ్యేటి కిరణ్మయికి చెందిన 20 ఎకరాల గడ్డివామి గ్రామంలో చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారానికి తీసుకెళ్తుండగా తారాజువ్వ వేయగా అది గడ్డివామి పై పడింది. దీంతో ఒక్కసారిగా మంటలు లేచాయి. గడ్డివామి పక్కన ఉన్న మరో రెండు గడ్డివాములకు నిప్పంటుకొన్నాయి. ఈ ప్రమాదంలో రూ. 3 లక్షలు నష్టం సంభవించినట్లు ఉప సర్పంచ్ కిరణ్మయి తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు బంటుమిల్లి అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. బాధితుల్ని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైసీపీ నాయకురాలు దూలం స్వాతి, వైస్ ఎంపీపీ రాచూరి రాధ పరామర్శించారు.

కామినేని శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మండలంలోని వరాహపట్టణంలోని ఇంటి వద్ద నుండి, ఏలూరు రోడ్డు పార్టీ కార్యాలయంనుండి అశేష జనవాహిని, అభిమానులు కార్యకర్తలు, నాయకులతో బైక్, ట్రాక్టర్ల తో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ప్రకటించారు. ర్యాలీలో అడుగడుగునా పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. నాలుగు మండలాల నుండి బిజెపి,టిడిపి,జనసేన కూటమి నాయకులు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం కైకలూరు ఆర్ఓ కార్యాలయం లో కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందకుండా సర్వనాశనం చేశారని అన్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్య శాఖ మంత్రి మురళీధరన్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,మాజీ సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో భాష్యం విద్యార్థుల విజయదుంధుబి

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు ఎస్.ఎస్.సి. 2023-24 ఫలితాలలో 594, 591, 588,585 582 వంటి ప్రతిష్టాత్మక మార్కులతో కొయ్యల గూడెం డివిజన్ ఫస్ట్, దేవరపల్లి మండల ఫస్ట్ మరియు థర్డ్ వంటి విజయవంతమైన ఫలితాలు సాధించిన సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో భాష్యం స్కూల్ నుండి దేవరపల్లి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. భాష్యం స్కూల్ చైర్మన్ భాష్యం రామకృష్ణ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శ్రీ హర్షవర్ధన స్కూల్ డైరెక్టర్ బాబి గారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వి. బ్రహ్మానందం గారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మెడల్స్ బహుకరించబడ్డాయి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

బీజేపీ అభ్యర్థిగా టీడీపీ నేత నల్లమిల్లా... ?

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి పై ఇంత వరకు కొనసాగిన సస్పెన్స్‌కు దాదాపు గా తెర పడిందనే ప్రచారం జరుగుతోంది. టిడిపి తరపున కూటమి అభ్యర్థిగా ముందు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరు ఖరారు కావడం ప్రచారం మొదలు పెట్టారు. ఇంతలోనే బిజెపి తో పొత్తు కుదరడం అభ్యర్థిగా ఎం ఎస్ ఆర్ కె రాజు ను అభ్యర్థిగా ప్రకటించడంతో అనేక ఆందోళనల నేపథ్యంలో కూటమిలో గందరగోళానికి దారితీసింది.చివరికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డినే తిరిగి కూటమి అభ్యర్థిగా రంగంలోకి దింపడం జరుగుతుంది.అయితే ఇందులో విచిత్రం ఏమిటంటే టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి వెళ్ళమని చంద్రబాబు స్వయంగా ఆదేశించి అనపర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయ మనడం దీనికి నల్లమిల్లి అంగీకారం తెలపడంతో ఇంత వరకు కొనసాగిన సస్పెన్స్, ఉత్కం ఠకు దాదాపుగా తెరపడిందనే వాదన వినిపిస్తోంది.అంతే కాకుండా బిజెపి అసెంబ్లీ అభ్యర్థి గా రామకృష్ణారెడ్డి తరపున ఆయన కుమార్తె డాక్టర్ సనాతనతో కలిసి అబ్బాస్ రెడ్డి మంగళవారం రిటర్నింగ్ అధికారి మాధురికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అయితే అభ్యర్థి విషయం ఓ కొలిక్కి రాలేదని మరి కొంతమంది వాదన.కూటమి అభ్యర్థిగా ప్రకటించిన శివరామకృష్ణంరాజే పోటీలో కొనసాగడం ఖాయమని బిజెపి నేతలు అనడం కొసమెరుపు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

అయితా బత్తుల ఆనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మంగవారం మండలంలో నడిపూడి, పాలగుమ్మి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు కరెంటు మంచినీరు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్లు,మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు, కొంతమంది మహిళలు ఇల్లు మధ్యలోనే నిలిచిపోయాయని, తమకు ఎటువంటి రుణాలు మంజూరు కాలేదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. దాంతో ఆనందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గృహ రుణాలు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిపోయిందని, టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిని రాజధాని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెచ్చేటి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, చెరుకురి సాయిరాం లింగోలు పండు, సుధా చిన్న, డాక్టర్ మానస అధికారి వెంకటలక్ష్మి, అధికారి బాబ్జి, కడియం సత్యనారాయణ, కుడుపూడి శీను, కుడుపూడి సూరిబాబు, గోసంగి శ్రీను, పెద్దిరెడ్డి రాము నల్లా వెంకటేశ్వరరావు, కుంపట్ల నాయుడు, అరిగెల మహేష్, నల్లా బ్రహ్మాజీ, తిక్కా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జగనన్న సంక్షేమం : వరుపుల

విశాలాంధ్ర - రౌతులపూడి : ఎన్నికల ప్రచారంలో భాగంగా రౌతులపూడి మండలం గిడజాం గ్రామంలో పర్యటించి గడప గడపకు మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న వరుపుల సుబ్బారావు తాను 2004, 2014 శాసనసభ్యుడిగా పనిచేసిన కాలంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి సిఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలనుప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బందారు బైరగి, రౌతు మూల వెంకటరమణ, ఇచ్చారపు వెంకటేశ్వరరావు, బందారు సూరిబాబు, బందారు నాగు, సుంకర అగ్గి, పడాల అదేరావు బండి కృష్ణ, విశ్వామిత్రుడు పాల్గొన్నారు.

కూటమి పార్టీల అభ్యర్థి ఎన్నికల ప్రచారం....

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని ముక్కామల, ఖండవల్లి గ్రామాలలోకూటమి పార్టీల అభ్యర్థి జోరుగా ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. గవళ్ళపాలెం, ఉమ్మిడివారిపాలెం, ముత్యాల వారి పాలెం, బొక్కావారి పాలెంలలో జనసేన, తెలుగు దేశం భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో ఈఎన్నికల ప్రచార జన చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరు గుపల్లి శేషారావు నిడదవోలు నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం పార్టీల సమన్వయ కర్త భోగవల్లి ప్రసాద్ ఆయా పార్టీల మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి ఓటు అడిగిన

ముమ్మిడివరం కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

విశాలాంధ్ర - తాళ్లరేవు : ముమ్మిడివరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు నామినేషన్ అనంతరం పూర్వం నుంచి తెలుగుదేశం అభ్యర్థులు చిక్కాల రామచంద్రరావు, జియంసి బాలయోగి సెంటిమెంట్‌గా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం మొదటి ఓటును ధూళిపూడి పెద రామచంద్రరావు కుటుంబ సభ్యులను అడిగే ఆనవాయితీ కొనసాగించిన బుచ్చిబాబు, పి మల్లవరం పంచాయతీ మాజీ సర్పంచ్ ధూళిపూడి ఈశ్వరీ సుబ్బారావు, శ్రీలక్ష్మి, మణి, లీలా, ప్రభాను శాస్త్రి, చందు, శ్రీను, బూరిబాబులను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తుల వెంకటరమణ, చిట్టూరి నాగు, పొన్నమండ రామలక్ష్మి, ఉమామహేశ్వరి, విళ్ళ సత్యన్నారాయణ, వీర, సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ధూళిపూడి బాబి, చంటి, సుబ్రహ్మణ్యం, విష్ణు, సత్తికొండ, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు శాఖ గ్రంథాలయం ప్రారంభం

విశాలాంధ్ర - కాజులూరు : ప్రపంచ పుస్తక దినోత్సవం" సందర్భంగా మంగళవారం రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపల్ డా కె సత్యలత "తెలుగు శాఖ గ్రంథాలయాన్ని" ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు అధ్యాపకురాలు డా ఎన్ సుజాత వారం రోజులు పాటు శ్రమించి డోనర్స్ ద్వారా సుమారు వెయ్యి పుస్తకాలను సేకరించారని అన్నారు. ఈ విషయంగా ప్రిన్సిపల్ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ రికార్డ్స్‌ను సక్రమంగా నడుపుతూ తెలుగు డిపార్ట్మెంట్ లైబ్రరీని కొనసాగించాలని తెలియజేశారు. తదనంతరం ప్రిన్సిపల్ కొన్ని పుస్తకాలను విద్యార్థులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం స్పెషల్ తెలుగు విద్యార్థుల సహాయ సహకారాలతో విజయవంతమైందని అన్నారు.

కాజులూరు విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - కాజులూరు : కాజులూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరులో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణ మూర్తి తెలిపారు. 156 మంది పరీక్షలకు హాజరవగా 150 మంది పాసయ్యి 96% రిజల్ట్ సాధించారన్నారు. కోన ఉమా లలితాంబిక 570 మార్కులుతో స్కూల్ ఫస్ట్ సాదించగా కోన సుస్మిత 566 మార్కులతో సెకండ్ కోడూరి సాయి హర్షిత 561 మార్కులతో థర్డ్ సాదించారన్నారు. వీరితో పాటు మొత్తం 500 మార్కులు దాటి 35 మంది సాధించారని తెలియజేసారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, తల్లి దండ్రుల కమిటీ సభ్యులు , గ్రామస్తులు అభినందించారు.

వివాహిత దారుణ హత్య

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం మండలం రెల్లుగడ్డలో మంగళవారం దారుణం చోటు చేసుకుంది. ఓ వివాహితపై గొడ్డలితో దాడి చేసిన అగంతకుడు దారుణంగా నరికి చంపాడు. ఈ ఘటనలో రెల్లుగడ్డ గ్రామానికి చెందిన బొంతు మణి కుమారి(30) అక్కడి కక్కడే మృతి చెందింది. బాత్ రూమ్‌లో మాటు వేసిన అగంతకుడు ఆమెను విచక్షణా రహితంగా గొడ్డలితో దాడికి పాల్పడ్డాడని స్థానికులు చెబుతున్నారు. మణి కుమారి భర్త రామకృష్ణ ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటున్నాడు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారితీసింది అని స్థానికులు చెబుతున్నారు. మణికుమారితో ఇదే ప్రాంతానికి చెందిన కొంబత్తుల నవీన్ కుమార్‌తో అక్రమ సంబంధం ఉందని, అతనే మాటువేసి హత్యకు పాల్పడ్డాడని మృతురాలి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. హత్య సమయంలో ముందు డోర్ లోపల గడియ వేసి ఉందని, కిటికీలో నుంచి తోడి కోడలు కుమారుడు చూసి కేకలు వేశాడని చెబుతున్నారు. హత్య సమాచారం అల్లవరం ఎస్సైకు స్థాని కులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

సీవీ రామన్ స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం సర్ సివి రామన్ స్కూల్ నందు జరిగిన సైన్స్ ఎక్స్పోలో అనేక దేశాలు చెందిన మరియు మన దేశానికి చెందిన కాయిన్స్, కరెన్సీ నోట్లు ప్రదర్శించారు. విద్యార్థిని, విద్యార్థులు సేకరించిన అనేక రకాల పూర్వపు కాయిన్స్ పూర్వపు నోట్లు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులచే తయారు చేసిన నూతన ఆవిష్కరణలను చూసి వారు తమ పిల్లలు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా రాణించడానికి సర్ సివి రామన్ స్కూల్ అధ్యాపక బృందం మరియు స్కూల్ యాజమాన్యం కృషి చేయడానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె పెద్దిరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో దొరబాబు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కాకినాడ : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన మండలంలోని కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆయన వెంట జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ గోపు మురళి, ఆలయ చైర్మన్ గవరసాని వీరాస్వామి, పల్ల గంగారావు, జోకా నానాజీ తదితరులున్నారు.

కొవ్వూరులో వైసీపీకి పెద్ద షాక్

పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరిన కొవ్వూరు వైసీపీ సీనియర్ నాయకులు వార్డు మెంబర్లు

విశాలాంధ్ర - కాకినాడ : కొవ్వూరు గ్రామంలో రూరల్ మండల జనసేన పార్టీ అధ్య క్షులు కరెడ్ల గోవింద్ సమక్షంలో ఆ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు తిరుమలసెట్టి వెంకటేశ్వర రావు, తిరుమలసెట్టి చంద్ర మౌళి, ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు వైసీపీ 7వ వార్డు మెంబర్ రెడ్డి ముసలయ్య, 13వ వార్డు మెంబర్ కాకి ముసలయ్య మరియు ఆ పార్టీకి చెందిన గ్రామ పెద్దలు, యువకులు సుమారు 100 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నేడు కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి & బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు. వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ వైసీపీ పార్టీలో కార్యకర్తకు సరైన గుర్తింపు లేదని యువతకు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో సము చితమైన స్థానం ఉంటుందని జనసేన జరిగిందన్నారు. మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని వైసిపి పార్టీని వచ్చే ఎన్ని కల్లో ప్రజలందరూ తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కొవ్వూరు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాజానగరం నియోజకవర్గ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెద్దబాబు) అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేసేందుకు పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, అసెంబ్లీ అభ్యర్థి ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెద్దబాబు) లతో పాటుగా రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ అభ్యర్థులు కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసన్న ఆలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి కోరుకొండ, బూరుగు పూడి,పాలచర్ల, దివాన్ చెరువు, రాజానగరం మీదుగా ర్యాలీ చేపట్టారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆర్వో కార్యాలయానికి చేరుకొని రెండు జతల నమినేషన్లు దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నరనిఎద్దేవా చేశారు. టిడిపి,జనసేన, బిజెపి,వైకాపా నేతలు ప్రజలను మోసం చేస్తున్నారన్నారనీ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ నేతృత్వంలో వస్తుందని తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నేతలు కుర్రెళ్ళ గంగరాజు, అంకం గోపి, ముప్పిడి శ్రీను,సీపీఐ నాయకులు,జట్ల సంఘం అధ్యక్షులు,సీపీఐ జిల్లా కార్యదర్శి కుంద్రుపు రాంబాబు,సీపీఐ పార్టీ నాయకులు పి.దేవుడు బాబు,సభ్యులు జ్యోతి రాజు,రొక్కం బాలకృష్ణ,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై చర్చకు సిద్ధం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: రాజమండ్రి నగర అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, అలాగే టీడీపీ వారు తమతో చర్చకు సిద్ధమా అని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సవాల్ విసిరారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము మాత్రమే నగరాన్ని ఎక్కువగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న తెదేపా వారు దీనిపై బహిరంగ చర్చకు రావాలని కోరారు. తెదేపా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు నగర అభివృద్ధిపై అసత్యాలు మాట్లాడుతున్నారని రౌతు ఆక్షేపించారు. నగరంలో జరిగిన అభివృద్ధికి ఎంపీ భరత్ రామ్ చేసిన కృషి ప్రజలందరి అభిమానం పొందిందని తెలిపారు. తిలక్ రోడ్డు నుంచి వచ్చే ముంపు నీరు నివారణ కోసం 4 ఎకరాల తెలికుల చెరువు ప్రాంతాన్ని కేటాయించి స్టోరేజ్ ట్యాంకుగా మార్చిన కృషి మాదేనని రౌతు ప్రస్తావించారు. భాష్యాలు చెపుతూ ప్రజలను తప్పు దారి పుట్టిస్తున్నారని ఆక్షేపించారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన సీఎం జగన్ రోడ్ షో చూడ్డానికి ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా అసంఖ్యాకంగా తరలి వచ్చారంటే అందుకు కారణం పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఉన్న కృతజ్ఞతే కారణమని రౌతు గుర్తు చేశారు. గౌడ, శెట్టి బలిజ, శ్రీ శయన , యాత, ఈడిగ సంఘ మాజీ అధ్యక్షుడు పాలిక శ్రీనివాస్ మాట్లాడుతూ భరత్ ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలుస్తారనే దానికి నిన్న జరిగిన ఆయన నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ప్రజలు వరదలా పోటెత్తిన దృశ్యాలే నిదర్శనం అని అభివర్ణించారు. భరత్ విజన్ ఉన్న మనిషి అని , వాళ్ళ అభ్యర్థి నిలువునా పాయిజన్ ఉన్న వ్యక్తి అని ధ్వజమెత్తారు.సమావేశంలో వైఎస్ ఆర్ సీపీ సిటీ మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, వాక చర్ల కృష్ణ, నీలం గణపతి, కురుమిల్లి శాంతి స్వరూప్,రొక్కం త్రినాథ్, కొమ్మోజు దుర్గా రావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం

విశాలాంధ్ర - కొవ్వూరు : నియోజకవర్గం, చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ-బీజేపీ-జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపికి ఓటు వేసి నన్ను గెలిపిస్తే కొవ్వూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగల్లు మండలం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కూటమితో హౌసింగ్ బోర్డు సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - రాజానగరం : దశాబ్దాలగా తమ కాలనీలో నెలకొని ఉన్న తాగు నీటి సమస్యలు,కోతుల బెడద వంటి సమస్యలు పరిష్కారం ఎన్డిఏ కూటమితో సాధ్యమని కడియం రైల్వే బోర్డు అడ్వైజరీ సభ్యులు బొమ్ముల సతీష్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుపాటి పురంధేశ్వరి, అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బలరామ కృష్ణ లకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించలంటూ మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం విస్తృత ప్రచారం చేపట్టారు.దీనిలో భాగంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయుడు శ్రీను,వేగిశెట్టి సునీత,జనసేన నాయకులు బొర్రా బాలు, చీర్ల రవి,కలికి మూర్తి, శ్యామ్ ,ప్రసాద్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో పురందేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తాళ్లపూడి మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు కలిశెట్టి సన్యాసి నాయుడు స్వగృహం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . బీజేపీ మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ జనసేన పట్టణ అధ్యక్షులు అయితం మణికంఠ, జిల్లా కార్య వర్గ సభ్యులు గోకవరపు జీతేంద్ర రవి, జనసేన బందారు నాగ కుమారి, మండల సంయుక్త కార్యదర్శి గంటా మణికంఠ, బీజేపీ జనసేన టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా చింతాలమ్మా సిరి

విశాలాంధ్ర - సీతానగరం: అంగరంగ వైభవంగా చింతాలమ్మా సిరి. మండలంలోని రఘుదేవపురం గ్రామ దేవత అయిన శ్రీ చింతాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం జరిగింది. ఈ జాతర సుమారు వంద సవంత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఉదయం నుండి భక్తులు అమ్మవారి ఆలయానికి బారులు తీరారు. రఘుదేవపురం గ్రామదేవత కావడంతో గ్రామంలో ప్రతి ఒక్కరి ఇంటికి ఆడపడుచులు పెద్ద ఎత్తున చేరుకుని ఆలయంలో తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ జాతరలో ముఖ్య విశేషం ఏమిటంటే సినిమానోత్సవం. ఈ సినిమానోత్సవంలో భాగంగా మూడుసార్లు గుమ్మడికాయ, మేకపిల్ల, మనిషిని సిరి తిప్పుతారు. ఈ సిరి తిరగడం చూడడానికి వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారు. అలాగే సాయంత్రం నుండి ఉదయం వరకు గ్రామం అంతా అమ్మవారు ఊరేగింపు జరుగుతుంది. ఉదయం ఆలయానికి చేరుకుని అమ్మవారిని గుడిలో తిరిగి ప్రతిష్టించి మహోత్సవం ముగి స్తారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుగుతుంది.

ఘనంగా శ్రీ రామభక్తాశ్రమం వార్షికోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక జి రాగంపేట పుంతరోడ్డులోని శ్రీ రామభక్తాశ్రమం 52వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవద్గీత ప్రచార సమితి వ్యవస్థాపకులు మల్లిఖార్జున స్వామి ఆధ్వర్యంలో గీతాజ్ఞాన యజ్ఞం, చండీహోమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత మూడవ షట్కం, జ్ఞాన యోగం గీతా యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతా సేవానందగిరి, కార్యదర్శి సత్యకుమార్, మేడిశెట్టి అంజిబాబు, నీలం శారదాదేవి, తుమ్మల వెంకట్రావు, పెచ్చెటి నూకామణి, ఖండవల్లి సూర్యన్నారాయణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్, తాగునీటికి

ఆటంకం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : వేసవి దృష్ట్యా జిల్లాలో విద్యుత్తు, తాగునీరు సరఫరాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జె నివాస్, ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. విద్యుత్ సరఫరా, తాగు నీరుబీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల పురోగతి, పనిదినాలు తదితర ఇతర ప్రాధాన్యత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా విద్యుత్తు, తాగునీటికి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబర్చాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా ప్రభుత్వం నిర్ణయించిన పని సమయాలు సక్రమంగా అమలు చేయాలన్నారు. పని చేసే ప్రాంతంలో తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో పాటు షేడ్స్ వేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, డీపీవో కె భారతి సౌజన్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం శ్రీనివాసు, ఏపీఈపీడీసీఎల్, కాకినాడ నగర పాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ తల్లిని దర్శించుకున్న జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర - గండేపల్లి : మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కనే మరిడమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం ఘనంగా అమ్మవారిది పెద్ద కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం జాతర కార్యక్రమం ప్రారంభమై గ్రామ దేవతకు గ్రామస్తులు ప్రతి ఇంట్లో ధూప దీప నైవేద్యాలు పెట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట గ్రామ టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ సౌజన్యకు డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సురంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫె సరుగా సేవలందిస్తున్న గురుగుబెల్లి సౌజన్యకు "ఎక్స్‌ట్రా సెల్యులార్ టైరోసిన్స్ ఫ్రమ్ నోవెల్ ఆక్టినోబాక్టీరియా ఫెమెన్ టేటివ్ ప్రొడక్షన్ ఆప్టిమైజేసన్ అండ్ కెమికల్ అండ్ స్ట్రక్చరల్ క్యారెక్టరైజేసన్" అను అంశంపై పరిశోధించి థీసిస్‌ను సమ ర్పించినందుకు ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం వారు డాక్టరేట్ బహుమతి ప్రధానం చేశారని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. గురుగుబెల్లి సౌజన్య గత ఏడాది నుండి ఆదిత్య ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసరుగా సేవలందిస్తున్నారు. గురుగుబెల్లి సౌజన్యని ఆదిత్య విద్యాసంస్థల చైర్మెన్ డా ఎన్ శేషారెడ్డి, వైస్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా ఎమ్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌కుమార్ , ఉపాధ్యాయ సిబ్బంది అబినందనలు తెలియజేసారు.

ఆదిత్యలో ఘనంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో - 2024

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో ఒకరోజు ప్రాజెక్ట్‌ల ప్రదర్శన జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా డోలా సంజయ్ తెలిపినారు. ఈ ప్రదర్శన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారిచే ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శన నందు వివిధ విభాగాలకు చెందిన 225 మంది విద్యార్థులు 55 టీమ్స్‌గా పాల్గొని వారి యొక్క ప్రాజెక్టు అభివృద్ధిని, వారి యొక్క సాంకేతిక నైపుణ్యమును ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకొన్న విజ్ఞానమును ఇటువంటి ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేయడం ద్వారా వారి యొక్క మేధస్సు ఎంతగానో వికసించునని తెలుపుతూ విద్యార్థులకు అభినందనలు తెలిపినారు. కంప్యూటర్ విభాగపు అధిపతి డా అనిల్ కుమార్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగపు అధిపతి ఆర్ భీమా రావులు విద్యార్థులకు అభినందనలు తెలిపినారు. ఈ ప్రదర్శన నందు అత్యంత ప్రతిభ కనపరిచిన 6 గ్రూపులు, విభాగమునకు ఒకటి చొప్పున మరియు ఎన్నిక ద్వారా ఒక టీంకి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగిరెడ్డి సూర్యకళ ఆధ్వర్యం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో నవ్యశ్రీ విజయకేతనం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్‌లో పదవ తరగతి పరీక్షలో 82 మంది విద్యార్థులు హాజరుకాగా 82 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. శ్రీ భారతి విద్యానికేతన్ స్కూల్ ఫస్ట్ శెట్టి నవ్యశ్రీకి 590 మార్కులు సాధించింది. అలాగే నవ్యశ్రీ ప్రత్తిపాడు మండలంలో రెండో ర్యాంక్ కూడా సాధించింది. స్కూల్ సెకండ్ దేవరపు సురేంద్ర 574 మార్కులు, థర్డ్ కొప్పన సత్యసాయి 568 మార్కులు సాధించారని వీరిలో 500కు పైగా మార్కులు వచ్చిన వారు 28 మంది ఉన్నారని శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు తెలిపారు. వీరికి ఎస్ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజ్ అధినేత సుంకర గంగాధర రామారావు, ప్రిన్సిపాల్ ఆర్ బుల్లిరామన్న, ఏవోలు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

నిర్భయంగా ఓటు వేయండి

బ్రాహ్మణులకు డాక్టర్ ఐవి రావు పిలుపు

విశాలాంధ్ర - కాకినాడ : నిర్భయంగ బ్రాహ్మణులు అందరూ బయటకు వచ్చి ఓటు వేసినప్పుడు మనం ఏదైనా సాధించగలమని ప్రముఖ ఫిజిషియన్ డాక్టర్ ఐవి రావు పిలుపునిచ్చారు. కాకినాడలో బ్రాహ్మణత్వం స్థాపకులు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో, చల్లా నిరంజన్ శ్రీనివాస్ అధ్యక్షతన కాకినాడ విద్యుత్ నగర్ చల్లా వారి కళ్యాణ మండపంలో జరిగిన బ్రాహ్మీణ ఆత్మీయ సదస్సులో డాక్టర్ ఐవి రావు పై వ్యాఖ్యలు చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో బ్రాహ్మణ ఓటింగ్ నిర్ణయాత్మక శక్తిగా ఉన్నాయని, అయితే మన మధ్య ఉన్న అవగాహన లోపం వల్ల అవి కార్యచరణ దాల్చడం లేదన్నారు. ఇక్కడ బ్రాహ్మణ సంఘాల ప్రాముఖ్యత అనవసరమని, ఎవరైతే తమ వృత్తుల్లో ఇతర బ్రాహ్మణులకు అండగా నిలుస్తారో అటువంట బ్రాహ్మణులను ఇతర బ్రాహ్మణులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ప్రముఖ అడ్వకేట్ అయ్యగారి వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులపై దాడులు జరిగినప్పుడు బ్రాహ్మణులకు అండగా సంఘాలు స్పందిస్తే, దానికి అనుగుణంగా రాజకీయ నాయకులు స్పందిస్తారని, అప్పుడు మనకు మరింత అండ లభిస్తుంది అని తెలిపారు. ఆ పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా రావాలని ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా ముంజులూరి విశ్వేశ్వర రావు మాట్లాడుతూ, సమాజ హితం కోరే బ్రాహ్మణులు మీద దాడులు చేయడం దుర్మార్గం అని, దాన్ని నివారించాలంటే మన మధ్య ఐక్యత ఎంతైనా అవసరమని పిలుపు నిచ్చారు. చల్లా నిరంజన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, బ్రాహ్మణుడి వంటిపై చెయ్యి వేసిన వాడిని అక్కడే తొక్కి నార తీయాలన్నారు. అటువంటి వారికి బ్రాహ్మణులు అందరూ ఏకమై అండగా నిలవాలని, అప్పుడు మనపై దాడులు నివారించగలమని తెలిపారు. చివరిగా రాయవరపు ప్రభాకర్ మాట్లాడుతూ, మాకు ఇప్పుడు జరుగుతున్న ఈ సమావేశం ఎటువంటి రాజకీయ ఎజెండా కన్న, రాబోయే కాలంలో మమ్మల్ని ఎవరు గౌరవిస్తారో, ఆదరిస్తారో, అండగా ఉంటారో వారిని మా బ్రాహ్మణులు గౌరవిస్తారని తెలిపారు. సుమారు ఏడు శాతం ఓటింగ్ ఉన్న బ్రాహ్మణుల మీద జరుగుతున్న ఆవేదన వ్యక్తంచేశారు. నివారించలంటే మన ఓటు ద్వారానే సాధ్యం అని తెలిపారు. త్వరలో మా కార్యచరణ తెలుపుతామని తెలిపారు.